# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 శుక్రవారం 28 ఫిబ్రవరి 2025

DIGITAL EDITION


# ఉద్యోగ కల్పనలో మేమే నెంబర్ వన్

## తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు




ప్రజా గొంతుక డెస్క్ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వొచ్చాయని, ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్ గా నిలిచామని ఆయన అన్నారు. హైదరాబాద్ మాదాపూర్ లో హెచ్‌సిఎల్ టెక్ కొత్త క్యాంపస్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్ కేఆర్‌సీ క్యాంపస్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిరోజూ బహుళజాతి సంస్థలతో కొత్త అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం.. పెద్ద సంస్థలు తెలంగాణకు రావడమో.. గత సంవత్సరం సంతకం చేసిన ఎంవోయుల కొత్త సౌకర్యాలను ప్రారంభించడమో జరుగుతోందన్నారు.మన వద్ద అత్యధిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్నాయి. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని తాను ముందే చెప్పినప్పుడు.. అది సాధ్యం కాదని కొందరు అన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తర్వాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్ ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబై, దిల్లీ, బెంగళూరు లేదా చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్ లో హైదరాబాద్‌ను నంబర్ వన్ గా చేశాక రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ కు హబ్ గా మారుస్తున్నాం.. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలే అంటున్నారు.నేను మొదట తెలంగాణ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి ఖచ్చితంగా తెలియదు. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. నేను మొదట హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి అనుమానం వొచ్చింది. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్ ను కొద్దిరోజుల క్రితం ప్రారంభించుకున్నాం. అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నేడు 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో దాదాపు 5 వేల మందితో కేఆర్ సీలో ప్రపంచస్థాయి సదుపాయంతో హెచ్ సీఎల్ టెక్ హైదరాబాద్ లో గొప్ప పనులు చేస్తుందన్నారు. .

# నర్సింగ్ విద్యార్థులకు గుడ్ న్యూస్

ప్రజా గొంతుక డెస్క్ వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఎఎన్ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు జర్మనీ, ఐరోపా దేశాల్లో ఉద్యోగావకాశాలు లభించేలా శిక్షణ ఇప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్కిల్ బి నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది.రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఇరుపక్షాలు ఎంఓయుపై సంతకాలు చేశాయి.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... జర్మనీలో వృద్ధుల సంరక్షణ, ఆసుపత్రుల్లో 3 లక్షల మంది నర్సింగ్ అభ్యర్థుల కొరత ఉందని తెలిపారు. యూరప్ లో ముఖ్యంగా జర్మనీలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు గాను రాష్ట్రంలో నర్సింగ్ విద్యనభ్యసించిన విద్యార్థినులకు స్కిల్ బి ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ వల్ల ప్రతి ఏటా వెయ్యి మంది నర్సింగ్ విద్యార్థినులకు జర్మనీలో అత్యుత్తమ ప్యాకేజితో ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు.



## మే 2న కేదార్నాథ్ ఆలయం ఓపెన్



ప్రజా గొంతుక డెస్క్ చార్ధామ్ యాత్రలో కీలకమైన కేదార్నాథ్ ఆలయాన్ని మే 2న ఉదయం 7 గంటలకు తెరవనున్నట్లు ఆలయ కమిటీ అధికారి విజయ్ ప్రసాద్ తెలిపారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎదుట నిరసన

ప్రజా గొంతుక డెస్క్ ప్రతిపక్ష నేత అతిషీతో సహా సస్పెండ్ చేయబడిన ఆప్ ఎమ్మెల్యేలను గురువారం ఢిల్లీ అసెంబ్లీ ఎదుట నిరసనకు దిగారు. తమను అసెంబ్లీలోకి ప్రవేశించకుండా భద్రతాబలగాలు అడ్డుకున్నాయని అన్నారు.బారికేడ్లతో ప్రధాన ప్రవేశద్వారాని మూసివేశారని అన్నారు. ఢిల్లీలో అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వ నియంతృత్వం హద్దులు దాటిపోయిందని అతిషీ మండిపడ్డారు. తమను అసెంబ్లీలోకి ప్రవేశించకుండా ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. జై భీమ్ నినాదాలు చేసినందుకే తమను మూడు రోజల పాటు సభ నుండి సస్పెండ్ చేశారని అన్నారు. ఆప్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ ఆవరణలోకి కూడా అనుమతించడం లేదని, ఢిల్లీ అసెంబ్లీ చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదని అన్నారు. సస్పెన్షన్‌కు గురయ్యారంటూ ఎన్నికైన సభ్యులను అసెంబ్లీ ఆవరణలోకి కూడా అనుమతించలేదని ఆప్ ఎమ్మెల్యే సంజీవ్ ఝా ఆగ్రహం వ్యక్తం చేశారు.




# జగన్‌తో కుమ్మక్కై

## తెలంగాణకు అన్యాయం



ప్రజా గొంతుక డెస్క్ మాజీ మంత్రి హరీష్‌రావు మాటలు పూర్తి అబద్దాలు, గోబెల్స్ ప్రచారమేనని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ద్వారా 30 టీఎంసీల నీళ్లు వచ్చేవని..కానీ బీఆర్‌ఎస్ హయాంలో పనులు పూర్తి చేయకుండా వదిలిపెట్టారని మండిపడ్డారు. ఆ పనులు పూర్తి చేసి ఉంటే నల్గొండలో నాలుగు లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేవని అన్నారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదాన్నిఅందరికీ చూడటానికి అనుమతిస్తున్నామని... ఎవరినీ తమ ప్రభుత్వం అడ్డుకోవడం లేదని చెప్పారు. బీఆర్‌ఎస్ హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న తమకు ఎలాంటి అనుమతులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రెండు, మూడు నెలల్లో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనులు పున ప్రారంభిస్తామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని అన్నారు. పదేళ్లపాటు బీఆర్‌ఎస్ అధికారంలో ఉందని.. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. ఆప్పుడు మాట్లాడని నేతలు ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు.


# వక్ఫ్ బిల్లుకు కేంద్రం లైన్ క్లియర్

ప్రజా గొంతుక డెస్క్ దేశవ్యాప్తంగా ముస్లింలకు చెందిన వక్ఫ్ ఆస్తుల చట్టబద్ధతను తేల్చేందుకు ఉద్దేశించిన చట్ట సవరణ బిల్లును పార్లమెంట్ లో తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రం వేగంగా అడుగులు వేస్తోంది.ఇందులో భాగంగా గతంలో లోక్ సభలో ప్రవేశపెట్టినప్పుడు తలెత్తిన అభ్యంతరాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీతో విచారణ చేయించిన కేంద్రం.. ఇప్పుడు జేపీసీ ఇచ్చిన సిఫార్సుల్ని ఆమోదించింది. దీంతో తిరిగి దీన్ని లోక్ సభలో ప్రవేశపెట్టేందుకు అడ్డంకులు తొలగిపోయాయి.తర్వాత బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలో వివిధ పార్టీల ఎంపీలతో జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ వక్ఫ్ చట్టంపై అభిప్రాయాలు సేకరించి ఫిబ్రవరి 13న తన నివేదికను కేంద్రానికి సమర్పించింది. దీంతో జేపీసీ చేసిన 14 సిఫార్సులను కేంద్ర మంత్రివర్గం తాజాగా ఆమోదించింది. మార్చి 10 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో అర్ధభాగంలో ఈ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.



## ఏకపక్షంగా ఓట్లని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి..

ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి.కరుణాకర్ జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రక్రియలో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలు పాఠశాలల్లో పని చేస్తున్న అధ్యాపకుల ఓట్లను తొలగించారని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్పందన కరువైందని అన్నారు,పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం తప్పుడు ఫిర్యాదు చేస్తే స్పందించిన అధికారులు,తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని కోరితే మాత్రం స్పందించలేరని తెలంగాణ లెక్చరర్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలు ఆరోపించారు.ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన విద్యావంతులకు ఓటు వేసే అవకాశం లేకపోవడం బాధాకరమని మండలాల్లో ఉన్న తహసిల్దార్లు ఏ ప్రాతిపదికన ఓటర్లను తొలగించారో అడిగితే కూడా చెప్పే పరిస్థితి లేదన్నారు,అవగాహన లోపంతో అర్హులైనటువంటి వారి ఓట్లను తొలగించడం అప్రజాస్వామ్యమని,దీనికి కారకులైన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని అన్నారు.అన్ని ధ్రువీకరణ పత్రాలు అందజేసిన తర్వాతనే తుది జాబితాలోకి ఓట్లు రావడం జరిగిందని అన్నారు పోలింగ్ బూత్ లోకి వెళ్లి అడిగితే మీ యొక్క ఓట్లు డిలీట్ కావడం జరిగిందని అన్నారు.



| SNo | Name of the elector | Name of Father/ Mother/ Husband | Address (place of ordinary residence) | School / College where teaching | Age as on qualifying date | Male/ Female /Tg | EPIC Number of AC (if any) | Photo of the elector |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 978 | Ravi Pandiri | Balaiah Pandiri Father | 5-8-737/10/1,ASHOKNAGAR COLONY,KAMAREDDY 503111 —Deleted— | RK DEGREE & PG COLLEGE-KAMAREDDY —Deleted— | 47 | Male | Telangana Part: 0 Sino 0 | |
| 979 | Sailu Mettu | Laxmaiah Mettu Father | 3-6-64,JJR NAGAR,KAMAREDDY 503111 | ZPHS shabdipur Ups narva | 47 | Male | SHT0705772 Telangana 16-Kamareddy Part: 184 Sino 1,022 | |
| 980 | Sathyanarayana Bojja | Gangaiah Bojja Father | 3-2-56/1,SHER GALLY,KAMAREDDY 503111 | ZPHS MACHAREDDY | 46 | Male | JMZ1114438 Telangana 16-Kamareddy Part: 239 Sino 213 | |
| 981 | Shaik Rasheed | Shaik Peermohammed Father | 5-3-800,govt st hostel,KAMAREDDY 503111 —Deleted— | Karshak B.ed college —Deleted— | 53 | Male | SHT1491505 Telangana 16-Kamareddy Part: 251 Sino 598 | |

# - Modified as per supplement Date of Publication : 10/02/2025 Page :246 of 250 Electoral Registration Officer Part No.: 118

| SNo | Name of the elector | Name of Father/ Mother/ Husband | Address (place of ordinary residence) | School / College where teaching | Age as on qualifying date | Male/ Female /Tg | EPIC Number of AC (if any) | Photo of the elector |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| Supplement -1 Additions | | | | | | | | |
| 946 | Ashok Kumar Goud Perumandla | Kishan Goud Perumandla Father | 2-2-17/A,BHARATH ROAD,KAMAREDDY 503111 | ZPHS AILAPOOR | 42 | Male | JMZ1149939 Telangana 16-Kamareddy Part: 232 Sino 396 | |
| 947 | B Lingam | Bhoomaiah Father | 2-57/12,Chinnamallareddy,CHINNAMALLAREDDY 503123 —Deleted— | RK DEGREE COLLEGE —Deleted— | 40 | Male | KWG1540897 Telangana 16-Kamareddy Part: 0 Sino 0 | |
| 948 | Bala Chandram Neela | Bhairaiah N Father | 1-11/4/32,VIDYANAGAR COLONY,KAMAREDDY 503111 —Deleted— | YPR COLLEGE OF EDUCATION —Deleted— | 39 | Male | SHT1151547 Telangana 16-Kamareddy Part: 254 Sino 651 | |
| 949 | Bandi Madhu | Bandi Balamallaiah Father | 5-7-302,SRI RAMNAGAR COLONY,NEAR MANJEERA DEGREE COLLEGE 503111 —Deleted— | VAGDEVI VIDYALAYAM HIGH SCHOOL —Deleted— | 26 | Male | SHT1429928 Telangana 16-Kamareddy Part: 255 Sino 102 | |

# - Modified as per supplement Date of Publication : 10/02/2025 Page :238 of 250 Electoral Registration Officer Part No.: 118

| SNo | Name of the elector | Name of Father/ Mother/ Husband | Address (place of ordinary residence) | School / College where teaching | Age as on qualifying date | Male/ Female /Tg | EPIC Number of AC (if any) | Photo of the elector |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 982 | Shanigaram Gangadhar | Gopaiah Father | 5-8-393/9/b,Ashoknager,KAMAREDDY 503111 —Deleted— | RK DEGREE &PG COLLEGE —Deleted— | 44 | Male | SHT0821249 Telangana 16-Kamareddy Part: 0 Sino 0 | |
| 983 | Shivaprasad Sunkari | Gangaram Sunkari Father | 5-8-631/2,ASHOKNAGAR COLONY,KAMAREDDY 503111 | ZPHS MARKAL | 45 | Male | SHT1993542 Telangana 16-Kamareddy Part: 267 Sino 594 | |
| 984 | Shoba Somula | Satyam Pollaboina Other | 1-3-376,NEW INDIRANAGR COLONY,KAMAREDDY 503111 —Deleted— | VASAVI PUBLIC SCHOOL, KAMAREDDY —Deleted— | 43 | Female | SHT2399095 Telangana 16-Kamareddy Part: 245 Sino 16 | |
| 985 | Sridhar Rao Nittu NITTU | Peeraji Nittu NITTU Father | 1-17/1,SARAMPALLE,KAMAREDDY 503110 —Deleted— | R.K.DEGREE AND PG COLLEGE —Deleted— | 37 | Male | Telangana 16-Kamareddy Part: 0 Sino 0 | |

## శివన్నామస్మరణంతో మారుమోగిన మల్లెపల్లి పట్టణం.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 27,కొండమల్లేపల్లి.







మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండమల్లేపల్లి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు కొండమల్లేపల్లి చౌరస్తాలో గల శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయంలో బుధవారం శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి, పురోహితుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజామున పురోహితులు దేవత మూర్తుల విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు భారీ ఎత్తున పాల్గొని శివనామస్మరణంతో కొండమల్లేపల్లి పట్టణం మారుమోగేలా అంగరంగ వైభవంగా ఘనంగా పూజలు నిర్వహించారు .ముఖ్యంగా శివుడికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నాయని మాధవరెడ్డి మాట్లాడుతూ హిందువులు కుటుంబ సమేతంగా వచ్చి ఆలయాలలో పూజలు నిర్వహించడం వలన మానసిక ప్రశాంతత తో పాటు ఐక్యత, మంచి నడవడిక ఏర్పడుతుందన్నారు. మన భావితరాల పిల్లలకు భారతీయ సంస్కృతిని అందజేసిన వారం అవుతామన్నారు. భారతదేశం మన హిందూ మతంలో గొప్ప సంప్రదాయాన్ని అందించిందన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్ష, జాగరణ ,భజన కార్యక్రమాలుంటాయన్నారు. అంత శివుడి ఆశీర్వాదం అన్నారు.

## మాజీ బంజారా సేవా సంఘం అధ్యక్షులు భీమా నాయక్ గారి విగ్రహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించిన. దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 27,కొండమల్లేపల్లి.



మాజీ బంజార సేవా సంఘం నియోజక వర్గ అధ్యక్షులు స్వర్గీయ రమావత్ భీమా నాయక్ గారి 8వ వర్ధంతి సందర్భంగా నేడు దేవరకొండ పట్టణంలోని బంజార భవన్ లో రమావత్ భీమా నాయక్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారు బంజార బిడ్డల కోసం చేసిన సేవలను కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,వడ్త్య దేవేందర్ నాయక్ ,మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,శుక్కొ నాయక్,బంజార సేవా సంఘం నియోజక వర్గ అధ్యక్షులు లక్ష్మ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ సర్పంచులు పాప నాయక్, లక్పతి నాయక్,ఎంఈఓ చందర్ నాయక్, మాజీ ఎంపీటీసీ నారాయణ నాయక్,బంజార నాయకులు గోపాల్ సింగ్, పాండు నాయక్, నాగేశ్వర్ రావు,లచ్చిరాం నాయక్, సుబ్బ నాయక్,యూత్ కాంగ్రెస్ చందంపేట మండల అధ్యక్షులు సాయి రాథోడ్,బంజార నాయకులు, యువకులు,బంజార అధికారులు, ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణం కమనీయం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వందల సంవత్సరాల చరిత్ర ఉన్న శంభు లింగేశ్వర స్వామి కళ్యాణం జరిపించడం అదృష్టం బీపీ నాయక్ చరిత్ర కలిగిన ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలి, ప్రతిష్టను మరింత పెంచాలి.బోనకల్ మండల కేంద్రంలో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయం నందు నిన్న రాత్రి జరిగిన మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి కల్యాణాన్ని జరిపించిన బీపీ నాయక్ దంపతులు. ముందుగా మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో బిపి నాయక్ స్వగృహం నుండి కళ్యాణ వేదికకు చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ నియోజకవర్గ ప్రజలందరూ రాష్ట్ర ప్రజలందరూ స్వయం సమృద్ధిగా పాడిపంటలతో సంపూర్ణ ఆరోగ్యంతో అభివృద్ధితో ముందంజలో ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆ శివయ్య ఆశీస్సులు ఉండాలని కోరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వారి దంపతుల పేరా అర్చన చేసి ఆ శివపార్వతుల ఆశీస్సులు ఆ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాస్, మాజీ చైర్మన్ మరీదు తిరుపులు, గ్రామ పెద్దలు బానోత్ స్వామి, యార్లగడ్డ చిన్న నరసింహ, బండి వెంకటేశ్వర్లు, గంగుల పుల్లయ్య, గుగులోత్ శ్రీను,భూక్యా సైద, మోర్ల వంశీ, మరీదు శేషు,రాము, నంద నరసింహ, మరీదు నరసింహారావు, భూక్యా శ్రీను, బాలాజీ మరీదు రామారావు కోలా రాము ఆత్మకూరి కృష్ణయ్య, వేమా లలిత బృందం మహిళలు తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకులు ఘరానా మోసాలు.... అలర్ట్ గా లేకుంటే అంతే సంగతులు.

ప్రజా గొంతుక ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్

పెట్రోల్ బంక్ నిత్యం వాహనదారులతో బిజీగా పెట్రోల్ డీజిల్ కోసం లైన్ కడుతున్నారు ఎన్నో బం కులు అన్ని బంకులు వాహనదారులతో కిటకిటలాడుతుంటాయి ప్రతి ఎక్కువగా ఉండటంతో చాలా రకాల మోసాలు జరుగుతున్నాయి కొన్నిచోట్ల పెట్రోల్ తక్కువగా రావడం రీడింగ్ లో మోసం చేయడం కొలతల్లో మోసం నాణ్యతలేని ఇంధనాన్ని నింపడం ఎక్కువ డబ్బులు తీసుకోవడం వంటి వివిధ మార్గాల్లో బంకు యజమానులు వాహనదారులను దోపిడీ చేస్తున్నారు ఇదే కాకుండా మరికొన్ని చోట్ల పెట్రోల్ డిపార్ట్ నీళ్లు వస్తున్నాయి దీనితో వాహనం బండి సీజ్ అయిపోయి వాహన దారులు పడుతుంది ఇబ్బందులు పడుతున్నారు పినపాక మండలం పరిధి లోని మూడు పెట్రోల్ బంకు ల్లో వివిధ మార్గాల్లో వాహనదారులు దోచుకుంటున్నారని వాహన దారులు ఆరోపి స్తున్నారు తాజాగా ఇలాంటి ఘటనలే ఒకటి వెలుగు చూసింది పినపాకమండలం పెట్రోల్ బంక్ లో వాహనదారులు పెట్రోల్ తీసుకుని ఒక కిలోమీటర్ దూరం వెళ్లగానే వాహనాలు ఆగుతున్నాయి ఎందుకిలా జరిగిందని వాహనదారులు మెకానిక్ దగ్గరకు తీసుకెళ్లగా పెట్రోల్ లో నీరు కలిసిందని వాళ్ళు చెప్పడంతో అంత షాక్ అయ్యారు పెట్రోల్ బంక్ వాళ్లకు వచ్చి లీటర్ బాటిల్ లో పెట్రోల్ కొట్టించగా పెట్రోల్ కు బదులుగా నీరు రావడంతో వాహనదారులు ఆందోళనకు దిగారు దాదాపు 20 బైకుల్లో పెట్రోల్ పోసుకొని కొంత దూరం వెళ్ళగానే అవి ఆగిపోవడం 20 పైగా వాహనదారులు పెట్రోల్ బంక్ ఆందోళన చేపట్టారు అయితే ఈ విషయం ఇలా ఉండగా కొంతమంది వాహనదారులు పెట్రోల్ బంక్ దగ్గరికి వాహనదారులు తీసుకువచ్చి వారి వాహనం నుండి పెట్రోల్ ధరించి మరి యజ మాన్యాలు చూపించారు పెట్రోల్ బంక్ ముందే వారి వాహనాలను నిలిపి వాహనాల నుండి వచ్చిన పెట్రోల్ ను యజమాన్యానికి చూపించు దేనితో పెట్రోల్ కంటే కూడా నీళ్లు ఎక్కువగా ఉన్నాయని ఆందోళన చేశారు దీనిపై వెంటనే జిల్లా విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు,.

## చేసే సాయం చిన్నదే కావొచ్చు చెయ్యాలనే సంకల్పం గొప్పది అమీర్అలీ ఫౌండేషన్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:27




ప్రపంచ ఎన్జీవోల ఎన్జీఓదినోత్సవం సందర్భంగా అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక నూతన కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించింది ఈ సందర్భంగా అమీర్అలీ మాట్లాడుతూ సాటి మనిషికి సాయం చేయ్యాలనే సంకల్పం ఉన్న ప్రతి వ్యక్తి నా దృష్టిలో ఒక ఎన్జీఓకొందరు గుప్తదానం చేస్తారుమరికొందరు మాట సహాయం చేస్తారు రక్తదానం అన్నదానం ఇలా పలురకాల సేవా కార్యక్రమాలను చేస్తూ ముందుకు సాగుతున్న ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక అభినందనలు ఒక సాధారణ పెయింటర్ గా పది సంవత్సరాలుగా సమాజ సేవ చేయ్యాలనే సంకల్పం తో నిరాశ్రయులైన వృద్ధులకు అనారోగ్యంతో భాదపడుతున్న కుటుంబాలకి చేతనైన చిరు సహాయం చేస్తూ 2023 లో మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో అమీర్అలీ ఫౌండేషన్ స్థాపించి మీ అందరి ఆశీస్సులు సహకారం తో రాబోయే రోజుల్లో కూడ మనవంతుగా నిరుపేద కుటుంబాలకు చేయూతగాఅమీర్అలీ ఫౌండేషన్ ఉంటుంది ఎండకాలంలో బాటసారులకు ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు ఉచిత మజ్జిగ పంపిణీ మరియు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అమీర్అలీ ఫౌండేషన్ అంటే కులమతాలకు అతీతంగా అన్ని మతాల దాతల సహకారంతో నిరుపేదలకి సాయం అందిస్తూంది మన అమీర్అలీ ఫౌండేషన్ లో 50 రూపాయలు ఇచ్చే దాత కూడ మాకు అత్యంత ముఖ్య సభ్యుడిగా గుర్తించి వారికి ప్రాధాన్యత ఇస్తూ సేవ కార్యక్రమాలు లో వారి సేవలని వినియోగించుకుంటాం అనారోగ్యంతో భాదపడుతున్న కుటుంబాలకి చేయూతగా బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించేందుకు అమీర్అలీ ఫౌండేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది మీ అందరి ఆశీస్సులు సహకారంతో

# దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్.**

**వలిగొండ ఫిబ్రవరి 27 ప్రజా గొంతుక ప్రతినిధి.**




ప్రభుత్వ మిగులు భూములను దళితులకు పంచాలి. దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలను అరికట్టాలని,దళితుల హక్కుల కోసం పటిష్ఠంగా తీసుకువచ్చిన అనేక చట్టాలు అమలు కాకుండా దళితుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. గురువారం నాడు వలిగొండ మండల కేంద్రములో దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) జిల్లా సమావేశం కచపాక దయాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హాజరైనారు. ముఖ్య అతిదిగావిచ్చేసిన మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా దళితులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు సాగుభూమి నివాసయోగ్యమైన భూములను ఇస్తామని వాగ్దానం చేసింది. దాని అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన కోరారు. బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన హక్కులు, అవకాశాలను బిక్షగా కాకుండా హక్కుగా ప్రభుత్వాలు, అధికారులు అమలు చేసే విధంగా డి హెచ్ పి ఎస్ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలన్నారు. ,పాలు తాగే పసి పాపనుండి పండు ముసలి వరకు వదలకుండా హత్యాచారాలు జరుగుతున్న చోద్యం చూస్తున్న యాత్రాంగాన్ని చూస్తే చాల దారుణమన్నారు. . గృహ జ్యోతిలో 200 యూనిట్లలో భాగంగా దళితులకు జీరో బిల్లు గ్రామాలలో రాని కుటుంబాలు చాల వరకు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు కట్ల యాదగిరి, చేర్యాల సుగుణమ్మ.ఇంజ హేమలత, కొమ్ము బాల నరసింహా, వీసం గాలయ్య, ఇంజ శ్రీనివాస్, సలిగంజి నరసింహ, రుద్ర పెల్లి శ్రీనివాస్, యుగంధర్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు

# పంచముఖ విశ్వేశ్వర స్వామి ని దర్శించుకున్న బి.రాహుల్ దంపతులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఐటిడిఏప్రాంగణంలోని శివాలయంలోని శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారిని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ దంపతులు దర్శించుకున్నారు. బుధవారం శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దంపతులకు ఆలయ అర్చక స్వాములు పిఓ దంపతుల చేత పాలాభిషేకాలు చేయించి, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో శివాలయం పూజారులు నీలకంఠ శర్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





జిల్లాలోని 23 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకొనున్న 2022 మంది టీచర్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పరిశీలించారు.సింగరేణి కాలరీస్ బాలికల ఉన్నత పాఠశాల పాల్వంచ బొల్లోరుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేయడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా ఉన్న 23 పోలింగ్ కేంద్రాలలో 2022 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

# రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 27.కొండమల్లేపల్లి.




మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సొంత గ్రామము చింతకుంట్లలో ఉన్న రామలింగేశ్వర స్వామి శివాలయాన్ని సందర్శించి,స్వామి వారిని దర్శించుకోని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ సకుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి.ఈ సందర్భంగా వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ ఆ పరమశివుని కరుణా కటాక్షాలతో ఉమ్మడి చింతకుంట్ల గ్రామ ప్రజలతో పాటు మల్లేపల్లి మండలము మరియు దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఉంటూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేణుధర్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న మెదక్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్

ప్రజాగొంతుక (పాపన్నపేట ఫిబ్రవరి 27)



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పాపన్నపేట మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మెదక్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్ గౌడ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పట్టబద్రులు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.




# కొత్త రేషన్ కార్డులు ఇప్పుడు స్మార్ట్ కార్డులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తోంది.మొదటి దశలో, లక్ష కొత్త రేషన్ కార్డులను జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, కొత్త రేషన్ కార్డులపై కీలక నవీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రేషన్ కార్డుల రూపకల్పన పరంగా, గృహిణుల పేరుతో కొత్త కార్డులను జారీ చేయాలని నిర్ణయించారు.ఈ కార్డులు ఏటీఎం కార్డు సైజ్ లో ఉంటాయి.లబ్ధిదారుడి చిరునామా,.కోడ్, రేషన్ షాపు నంబర్ మొదలైన వివరాలు ఉంటాయి. అయితే, ఈ కార్డులో మొత్తం కుటుంబం యొక్క ఫోటో ఉంటుందా లేదా గృహిణి ఫోటో మాత్రమే ఉంటుందా అనేది ఇంకా నిర్ణయించబడలేదు.రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో పారదర్శకతను పెంచడానికి ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది. కొత్త కార్డులపై క్యూఆర్ కోడ్ ఉండటం వల్ల లబ్ధిదారుల వివరాలను ధృవీకరించడం సులభం అవుతుంది.ఇది రేషన్ వస్తువుల పంపిణీలో అక్రమాలను నివారిస్తుంది. అలాగే,రేషన్ షాపు నంబర్ కార్డుపై ఉన్నందున,లబ్ధిదారులు తమకు కేటాయించిన రేషన్ దుకాణాన్ని సులభంగా గుర్తించగలుగుతారు.



# మధ్యాహ్నం 1గంట సమయానికి నూటికి నూరు శాతం ఓటింగ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో మధ్యాహ్నం 1గంట సమయానికి నూటికి నూరు శాతం ఓటింగ్ పూర్తయింది. కరకగూడెం మండలంలోని పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటును వినియోగించుకునేందుకు 19 మంది ఓటర్లు ఉండగా 19 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును విజయవంతంగా వినియోగించుకున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కరకగూడెంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు ముందస్తుగానే పూర్తి చేశారు. మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి కరకగూడెం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఎన్నికల సరళని పరిశీలించారు. ఆయన వెంట ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, కరకగూడెం ఎస్ఐ రాజేందర్,ఎంపీడీవో కుమార్ తదితరులు ఉన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ క్రీడల ప్రోత్సాహం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మహాశివరాత్రి సందర్భంగా తంగడపల్లి ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.మొదటి బహుమతిగా గెలుపొందిన వారు ఆర్ స్ ఫాలోవర్స్ వారికి రూపాయలు 11,111/- పెద్దిగారి విగ్నేష్ ద్వితీయ బహుమతి గెలుపొందిన స్వామి వివేకానంద యూత్ వారికి 5,555/-పోలోజు అనిల్ షీల్డ్ కప్స్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కు సహకరించిన దాతలు కొయ్యడ శేఖర్ గౌడ్ , గట్టు మొగులయ్య,కంచర్ల సాయిలు,బొల్లమోని శ్రీకాంత్ , వర్గాల శ్రీకాంత్ వాలీబాల్ క్రీడాకారులు బొల్లమోని గణేష్ అన్నమోని వినయ్గట్టు సాయి,గంగాపురం ప్రవీణ్, గట్టు సందీప్ గట్టు భాను పోలోజు శ్రవణ్, సిలివేరు చంద్రకాంత్0రవి,శివ, శ్రీనివాస్,భాను తదితరులు పాల్గొన్నారు.



# వనమా బాలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండల పరిధిలో సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనమా పిచ్చయ్య తల్లి ఇటీవల మరణించగా సిరిపురం గ్రామంలో వారి దశదినకర్మకు హాజరై వనమా బాలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యం బాబు కర్నాటి రామారావు నిడమానూరు వంశీ అద్దంకి రవికుమార్,దుంప వెంకటేశ్వర రెడ్డి పత్తే పరుపు సంగయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# దరువు అంజన్న తల్లి అంతక్రియలో పాల్గొన్న ప్రముఖులు, కళాకారులు,జర్నలిస్టు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ కవి,గాయకులు, ఉస్మానియా విద్యార్థి నాయకుడు దరువు అంజన్న మాతృ మూర్తి కమ్మరి లలిత అమ్మ గత 2 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ గాజుల రామారం డివిజన్ ద్వారాకనగర్ లో వారి నివాసంలో బుదవారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన పలువురు ప్రముఖులు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ,తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, జర్నలిస్ట్ నాయకులు ఇస్మాయిల్,దరువు ఎల్లయ్య,వరంగల్ రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్.వై.గిరి,కాళోజి టీవీ చైర్మెన్ శ్రీనివాస్,ఆర్ టీవీ ఇంచార్జి ముషం శ్రీనివాస్,శివుపల్లి రాజేశం,మోహన్ బైరాగి,తదితర కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కవులు, కళాకారులు, జర్నలిస్ట్ లు పలువురు మేధావులు అంత్యక్రియల్లో పాల్గొని పూలమాల గటించి ఘన నివాళులు అర్పించారు.అనంతరం దరువు అంజన్న కు మనో ధైర్యాన్ని ఇచ్చి చితికి నిప్పంటించేవరుకు ఉండి అంత్యక్రియలు పూర్తి అయ్యేవరకు అక్కడే ఉన్నారు.ఈ అంత్యక్రియలు గాజులరామరం డివిజన్ ఎచ్.ఏ.ఎల్ కాలనీ హిందూ శ్మశాన వాటికలో జరిగాయి.

# "ఓటు వేసిన ఉపాధ్యాయ లోకం"

భద్రాద్రి కొత్తగూడెం/ప్రజా గొంతుక న్యూస్:

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి గురువారం సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగిసింది ఈ నియోజకవర్గ పరిధిలో మొత్తం మూడు ఉమ్మడి జిల్లాలలో 12 కొత్త జిల్లాలలో కలిపి 25797 ఓటర్లుగా కలిగి ఉన్నారు ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 4089 ఓటర్లు ఉన్నారు మొత్తంగా 200 పోలింగ్ స్టేషన్లను ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసింది పిఎస్ నెంబర్ 99 పోలింగ్ కేంద్రం ఇల్లందులో పోలింగ్ ముగిసే సమయానికి 88 శాతం ఓటింగ్ నమోదు జరిగింది ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఈ ఎమ్మెల్సీ ఓటింగ్లో ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కు ని వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఓటర్లు ఆనందాన్ని వ్యక్తపరిచారు.







## జర్నలిస్ట్ కాలనీ లో రుద్రాభిషేక పూజలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీ లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో.. మహాశివరాత్రి రుద్రా అభిషేకం పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా శివలింగానికి రుద్రాభిషేకం పంచామృతాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గోవిందరావు, దేవేందర్ గుప్తా, దామెర జగదీశ్వర్ గుప్తా, కె.వి వి సత్యనారాయణ,మల్లికార్జున్, రమేష్. మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు,

## డబ్బులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామంటున్న ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు

ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్



మార్చ్ 3వ తేదీ నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. విద్యార్థులు తమ ప్రైవేట్ కళాశాల యాజమాన్యాల దగ్గరికి వెళ్లి హాల్ టికెట్లు అడుగుతే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ పడకపోవడంతో ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు మొత్తం డబ్బులు కడితేనే మీ హాల్ టికెట్ ఇస్తామని చెప్పేసి విద్యార్థులను భయపెడుతున్న పరిస్థితి ఉంది.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయక కాలయాపన చేస్తున్న పరిస్థితి ఉంది.విద్యార్థులు మా హాల్ టికెట్స్ వస్తాయా రావా అని మానసిక ఇబ్బందులు పడతా ఉన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు విడుదల చేయాలని అదేవిధంగా ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా వారికి హాల్ టికెట్లు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## అన్నధాన కార్యక్రమంలో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



మహాశివరాత్రి సందర్భంగా నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం, శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో వెలసినటువంటి శివలింగానికి ఆలయ కమిటీ వాసుల ఆహ్వాన మేరకు ప్రత్యేక పూజలు నిర్వాహించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరి అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రీతని శ్రీను, ఎన్ ఎమ్ సీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, అంజాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి 54వ బ్రహ్మోత్సవాల్లో కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్,శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి 54వ బ్రహ్మోత్సవాల జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక దేవాదాయ శాఖ అభివృద్ధి గణనీయంగా పెరిగింది అన్నారు..శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు నియోజవర్గ ప్రజలపై ఉండాలని కోరారు..నియోజకవర్గంలో ఆయా దేవస్థానాలలో బోనాలు,జాతర మహోత్సవ కార్యక్రమాలు చూస్తే చాలా సంతోషమేసిందన్నారు..శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్,బండి శ్రీనివాస్ గౌడ్,ఆలయ కమిటీ అధ్యక్షులు జి.జీతయ్య,ప్రధాన కార్యదర్శి జి.బాలప్ప,ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు,బాల మల్లేష్,వెంకటేష్,ఎల్లప్ప,శ్రావణ్ కుమార్,పులి సందీప్ గౌడ్ గార్లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆజాద్ అంటే ఒక చరిత్ర భారత యువతకు ఆదర్శం

చిత్రంతో నివాళులు అర్పించిన రామకోటి రామరాజు






భారతమాత ముద్దుబిడ్డ ఆజాద్ చంద్రశేఖర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆ విప్లవ వీరునికి చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద చిత్రాన్ని%జూ% అద్భుతంగా చిత్రించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నీ పేరేంటి అని అడిగితే ఆజాద్ అని. నీ తండ్రి పేరేంటి అని అడిగితే స్వాతంత్రం అని, మీ ఇల్లు ఎక్కడ అని అడిగితే జైలు అని సగర్వంగా విప్లవ వీరుడు ఆజాద్ అన్నాడు. 24 ఏళ్ల వయస్సులోనే దేశంకోసం అమరుడైన మహా వీరుడు. ఆజాద్ అంటే అంటే చరిత్ర కాదు భారతీయ%శీ% యువత త్యాగాలకు ప్రతిరూపం. 26 ఏళ్ల వయసులోనే స్వతంత్ర సంగ్రామంలో అడిగిడిన మహా వీరుడన్నారు.

## ఆజాద్ ఉద్యమ స్ఫూర్తిని యువత పుణికి పుచ్చుకోవాలి

రిపబ్లిక్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్ మోతె రాజలింగు

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్



బుధవారం సోషలిస్టు రిపబ్లిక్ డే అధ్యక్షులు అద్వకేట్ మోతే రాజలింగు మాట్లాడుతూ చంద్రశేఖర్ అజాద్ మనస్ఫూర్తిని యువత పుణికి పుచ్చుకోవాలని గురువారం చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా రామకృష్ణాపూర్ సంఘం కార్యాలయంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మన దేశం గర్వించదగ్గ ఉద్యమకారుల్లో స్వర్గీయ చంద్రశేఖర్ ఆజాద్ ముందు వరుసలో ఉంటారన్నారు. తెల్ల దొరల గుండెల్లో రైలు పరిగెత్తించిన సాహతోపేత విప్లవ పంథా ఆజాద్ సొంతమని అన్నారు. దేశభక్తిని అణువణువునా నింపుకొని నా చావు నా చేతుల్లోనే ఉందని.. శత్రువుల చేతుల్లో చావనని అని శపథం చేసిన దీశాలి ఆయన అని అన్నారు. ఆజాద్ ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యుడు కల్లూరి క్రాంతి పాల్గొన్నారు.

## ఘనంగా కోనాపురం శ్రీలక్ష్మీనరసింహాస్వామి గుట్టపై మహాశివరాత్రి ఉత్సవాలు

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 27 ఫిబ్రవరి 2025.



వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవాలయ గుట్టపై బుధవారం ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు..బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం నుండే వేదమంత్రాలతో రుద్ర హెూమాలు, సాయంత్రం వచ్చిన భక్తులచే లింగాభిషేకాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. జాగారణ తో ఉన్న భక్తులకు అల్పాహారాన్ని అందించడంతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలు , వీక్షించడానికి ఎల్ఈడి ప్రొజెక్టర్ ఏర్పాటు చేశారు.సాంస్కృతిక కార్యక్రమాలలో భక్తి పాటలకు నృత్యం చేసిన చిన్నారులను భక్తులు అభినందించారు..ఉత్సవాల్లో గుడి నిర్మాణంలో భాగంగా పలుమార్లు తన దాతృత్వాన్ని చాటుకున్న ఎద్ల నరేందర్ రెడ్డి, గుడి నిర్మాణ సమయంలో నీటి సప్లై చేయడానికి మోటార్, పైపులు మరియు గర్భగుడిలోని టైల్స్ లను అందించడంతోపాటు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు గ్రామస్తులకు ఎద్ల నరేందర్ రెడ్డి గారి ని ,దేవాలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.వచ్చే నెలలో శ్రీ లక్ష్మీనరసింహాస్వామి జాతర రానున్న నేపథ్యంలో గుడి నిర్మాణం, భక్తులకు కావలసిన ఏర్పాట్లు చేయుటకు మరి కొంతమంది దాతలు ముందుకు రావాలని, దాతలందరినీ ఆహ్వానిస్తున్నట్లు దేవాలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ఉప్పుల రఘుపతి, మండల అనిల్, గంధం నాగరాజు, అను మాండ్ల మల్లేశం, రాధారపు కుమారస్వామి, శివభక్తులు, గ్రామ నాయకులు, కుల పెద్దలు, మహిళలు, చుట్టుపక్క గ్రామాల ప్రజలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దర్గా హాజ్రాత్ సయ్యద్ ముస్తఫా ఖాద్రి సందల్ షరీఫ్ ఉత్సవాలు

22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ కొండా వీరాభిమాని సయ్యద్ వసీం ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



వరంగల్ ఉర్సు మాషుఖే రబ్బానీ దర్గా షరీఫ్ పీఠాధి పతి సయ్యద్ షా అలీ ఖాద్రి అలంరూఫ్ ఉబెద్ బాబా సాహెబ్... దర్గా హాజ్రాత్ సయ్యద్ ముస్తఫా ఖాద్రి ఉరఫ్ ఫిక్కే పీర్ సందల్ షరీఫ్ ఉత్సవాలులో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ ఉత్సవాలు లో కొండా వీరాభిమాని సయ్యద్ వసీమ్,మరియు 25వ డివిజన్ మాజీ అధ్యక్షులు అల్తాఫ్ మరియు అంజాద్ సందల్ ఉత్సవాలలో పాల్గొన్నారు.



## దశ దిన కర్మ కు హాజరైన

బిఆర్ఎస్ పార్టీ జిడబ్ల్యుఎంసి 39వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొర్రె చేరాలు

మన సాక్షి గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నాగేందర్):

39వ డివిజన్ బిఆర్ఎస్ ముఖ్య నాయకుడు బజ్జూరి వాసు తండ్రి దశ దినకర్మ కార్యక్రమంలో 39వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొర్రె చేరాలు మిత్ర బృందంతో పూలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వస్కుల శంకర్,గజ్జల చందు,వీరన్న,తోగర్ విజయ్,ఆకోజు నాగరాజు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఏమైనా పొగొట్టుకున్నారా?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీ.జీ. ఎస్.ఆర్టీసీ కండక్టర్ టికెట్ పై రాసిన చిల్లర తీసుకోకుండా మర్చిపోయారా? ఏం ఫర్వాలేదు. టోల్ ఫ్రీ నంబర్ 040-69440000 కాల్ చేసి మీరు ప్రయాణించిన బస్సు, టికెట్ వివరాలు చెబితే ఆ డబ్బులను టి.జి. ఎస్.ఆర్.టి.సి మీకు ఫోన్ పే ద్వారా అందిస్తుంది. అంతేకాకుండా మీరు ప్రయాణం చేస్తున్నప్పుడు మధ్యలో బస్సు మిస్సైనా అదే టికెట్ పై మరో బస్సులో గమ్యానికి చేరవచ్చు.ఏవైనా వస్తువులు పొగొట్టుకున్నాటోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేసి వాటిని పొందొచ్చు.



# శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 27:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో ఉమామహేశ్వరి దేవాలయ నిర్మాణా కర్తలు పబ్బ రమేష్ గుప్తా దంపతుల పబ్బ మహేష్ గుప్తా దంపతుల ఆధ్వర్యంలో కొలువైనటువంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం సక్రుత్ రుద్రాభిషేకము, అన్నాభిషేకము, అన్న పూజ, కాలభైరవ అలంకరణ, పూర్ణాహుతి,శ్రీ పార్వతీ సమేత ఉమామహేశ్వర స్వామి కళ్యాణము మహా పూజ. మంగళ హారతి. మంత్రపుష్పము. మహదాశీర్వచనం. అన్నదానము మొదలగు కార్యక్రమాలు జరిగినవి.ఈ కార్యక్రమంలో గ్రామ రాజ పురోహితులు శాస్త్రుల వామన శర్మ నటరాజ శర్మ రాధాకృష్ణ శర్మ సుబ్రహ్మణ్య శర్మ తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడినాయి.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గం శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి తాజా మాజీ సర్పంచ్ పాత్రలా శ్రీనివాస్ గౌడ్ తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్ వార్డు సభ్యులు మండల్ నాయకులు మండల కార్యకర్తలు శివంపేట గ్రామ నాయకులు,కార్యకర్తలు పి ఎం జి యువసేన సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నఅరుణాచల క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో శ్రీరామాలయం పుణ్యక్షేత్రంగా ఎంత ప్రాచుర్యం పొందిందో, అదే విధంగా పర్ణశాల కూడా భక్తుల విశ్వాస కేంద్రంగా వెలుగొందుతోంది. శ్రీరామ చరిత్రలో ప్రాముఖ్యత గల ఈ ప్రదేశం భద్రాచల రామదాసు కాలం నుండి భక్తులకు పవిత్రతను ప్రసాదిస్తోంది. పర్ణశాల తన పురాణ ఘనతతో ప్రసిద్ధి చెందగా, ఇప్పుడు దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచలం భక్తుల ప్రత్యేక ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతోంది. భద్రాచలం నుండి పర్ణశాల మార్గంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ ఆలయం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంగా ప్రసిద్ధి పొందింది. ఈ క్షేత్ర విశిష్టత ఏమిటంటే భారతదేశంలోని 12 జ్యోతిర్లింగాలను ఒక్కచోటే దర్శించుకునే అరుదైన అవకాశం భక్తులకు ఇక్కడ లభిస్తుంది. భక్తులు స్వయంగా 12 జ్యోతిర్లింగాలకు అభిషేకాలు చేసే బృహత్కర కార్యక్రమంకు ఏర్పాట్లు చేశారు. అరుణాచల క్షేత్రానికి వెళ్ళలేని భక్తులు చిన్నఅరుణాచలం సందర్శిస్తే ఆ అనుభూతిని పొందవచ్చు అందుకే భక్తులు అధిక సంఖ్యలో చిన్నఅరుణాచల క్షేత్రాన్ని సందర్శిస్తున్నారు. ఈ సందర్భంగాఅలయ వ్యవస్థాపకుడు శివనాగ స్వామి మాట్లాడుతూ ఈ శివరాత్రి సందర్భంగా భక్తులకు స్వామివారి కృప అందేలా అన్ని ఏర్పాట్లు చేశాం. చిన్న అరుణాచలం ఆలయానికి భక్తులు పెద్ద పెద్ద సంఖ్యలో తరలిరావడం ఆనందదాయకం.ఈ పవిత్ర క్షేత్రంలో శివుని సేవ చేయడం మానవ జన్మకు కలిగిన గొప్ప భాగ్యం అని అన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

మండల దళిత సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామానికి చెందిన పుర్ర బాలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం 5000 వేలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా మృతురాలి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ నుండి అన్నివేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యం చెప్పి ఓదార్చడంతో పాటు మన స్థానిక పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్జి రాములు,కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మహమ్మదాబాద్ సత్యం,పుర్ర చెన్నయ్య,పుర్ర ఆశయ్య,పానగారి లక్ష్మయ్య,పుర్ర నర్సిములు,గజ్జి పెంటయ్య,పుర్ర బాబు,పుర్ర శాంతయ్య,గజ్జి పాపయ్య,గజ్జి భాస్కర్,పానగారి లక్షమయ్య,దొమ్మ వెంకట్,కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

–బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 – సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ నందు బిఆర్ఎస్ యువ నాయకులు "దొంతిరి కార్తీక్ రెడ్డి" జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. 2023 డిసెంబర్ లో నిర్వహించిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ లో బిఆర్ఎస్ పార్టీతో పాటు నా గెలుపుకై ఎంతో కృషి చేసిన యువ నాయకులు "దొంతిరి కార్తీక్ రెడ్డి" మరణం నన్ను ఎంతో బాధించిందన్నారు.ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి. సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, జగద్గిరిగుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, చారి, భాస్కర్ రెడ్డి, దుర్గారావు, హరిబాబు యాదవ్, పూర్ణచంద్రగుప్త, ఇస్మాయిల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# 51 వ వార్షిక మహాశివరాత్రి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో 51 వ వార్షిక మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం ఉత్సవ నిర్వాహకులు ఉప్పల కృష్ణ గుప్త గృహము నుండి ఊరేగింపు కార్యక్రమం జరిగింది.తర్వాత గాంధీ పార్క్ ఆవరణంలో కన్నుల పండుగగా శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర వారల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.తెల్లవారుజాము నుండి రాత్రి పది గంటల వరకు భక్తులు అభిషేకాలు నిర్వహించడానికి బారులు తీరారు. లింగోద్భవ కాలంలో కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ బొంగు లావణ్యజంగయ్య గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి దేవాలయ మాజీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి నల్ల పర్వతాలు యాదవ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీధర్ బాబు బొడిగె బాలకృష్ణ గౌడ్ సందగళ్ళ సతీష్ తాడూరి శిరీష పరమేష్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి రమేష్ గౌడ్ గోషిక నరసింహ ముత్యాల భూపాల్ రెడ్డి మంచికంటి భాస్కర్ గుప్తా చింతల తిరుమలరెడ్డి కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా గుర్రం వెంకటేశం వర్కాల రవి బడుగు లక్ష్మయ్య బడుగు శ్రీరాములు బడుగు మాణిక్యం కొసనం రామ్ రెడ్డి కాసుల రఘు మరియు పుర ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు.

# తీర్థ యాత్రలను సందర్శించిన బీసీ నాయకులు బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 27:



త్రివేణి సంగమం మహాకుంభమేళా 144 సంవత్సరాలకు వచ్చేటటువంటి పుణ్య నది పుష్కరాలు స్థానాన్ని ఆచరించి.తదితనంతరం ఉత్తర ప్రదేశ్ లో కొలువుదీరినటువంటి అయోధ్య బాలరామయ్యను దర్శించుకోవడం జరిగింది.అలాగే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అలాగే జ్యోతిర్లింగాలలో ఒకటైనటువంటి వారణాసిలో వెలసినటువంటి కాశి విశ్వేశ్వరుని గంగా స్నానం ఆచరించి కాలభైరవ స్వామిని మరియు కాశీ విశాలాక్షి శక్తి పీఠమైనటువంటి అమ్మవారి దైవదర్శనం చేసుకోవడం జరిగింది.అలాగే ఇలాంటి గంగ నది స్నానాలు ఆచరించడం దైవ క్షేత్రాలు తిరగడం ఎంతో పుణ్యఫలం గా భావించి అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ నర్సాపూర్ తాలూకా ప్రజలు మరియు మన గ్రామంలో ప్రజలు అందరూ బాగుండాలని పాడి పంటలు బాగా పండాలని ఆ కాశీ విశ్వనాథుని మొక్కుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు సేవారత్న అవార్డు గ్రహీత బీసీ నాయకులు బండారి గంగాధర్.బిజిఆర్ యువసేన సభ్యులు కుమ్మరి నాగరాజు, బండారి నాగేష్,గొల్లపల్లి పెద్ద నరసన్న, బండారి ప్రవీణ్, హరీష్ గారు యాదగిరి కాశీ విశ్వనాథుని దర్శనం చేసుకోవడం జరిగింది.

# మహాశివరాత్రి సందర్భంగా చింతకుంట్ల గ్రామంలో కబడ్డీ పోటీలు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 27,కొండమల్లేపల్లి.





కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవాలతో మహాశివరాత్రి ఉత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ యువకులు కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఆర్గనైజర్లు కావట్టి వెంకటేష్ యాదవ్, వెంకటాచారి, బొంత వేణు టీం మొదటి బహుమతి 3000 రూపాయలు రెండవ బహుమతి శ్రీశైలం టీం 2000 రూపాయలు ఈ ప్రైజ్ మనీ బచ్చనమోని జోగయ్య యాదవ్ ఇవ్వడం జరిగింది. కబడ్డీ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి షీల్డ్ పంది హరికృష్ణ ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో: మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శీను, శవ వెంకటయ్య, ఆంజనేయులు, శ్రీరాములు, రామకృష్ణ, అనిల్, ఎల్లయ్య, కృష్ణ, వెంకటయ్య, సైదులు, వినోద్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు.మర్యాదపూర్వక కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యా నాయక్ గారు .

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 27,కొండమల్లేపల్లి.



ఎస్ ఎల్ బి సి టన్నెల్ 1 దోమలపెంట సమీపంలో జరిగిన ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించడానికి డిండి మండలం కేంద్రంగా వెళ్తున్న మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు.మాజీ మంత్రి వర్యులు జగదీశ్వర్ రెడ్డి గారిని నల్గొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి , కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గారిని శాలువాతో సత్కరించి సాదరంగా స్వాగతం డిండి మండల కేంద్రం లో స్వాగతం పలికినబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యా నాయక్ గారు అనంతరం పార్టీ శ్రేణులతో కలిసిఎస్ ఎల్ బి సి టన్నెల్ 1 దోమలపెంట కు వెళ్లడం జరిగింది.

## చండి గ్రామంలో ఎల్లమ్మ జాతర ఉత్సవాలు.

హాజరై పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 27 :



మెదక్ జిల్లా.శివంపేట మండలం,చెంది గ్రామంలో శ్రీ ఎల్లమ్మ బోనాల జాతరలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నగారు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డ ఆంజనేయులు గౌడ్ , శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అన్నగారు ఎల్లమ్మ తల్లి దర్శనం దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మండల ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తిని నేటి యువత పుణికిపుచ్చుకోవాలి

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 94వ వర్ధంతి మేడ్చల్,మేడిపల్లి (ప్రజా గొంతుక ప్రతినిధి) 27 .ఫిబ్రవరి.2025




చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తిని నేటి యువత పుణికిపుచ్చుకోవాలని, చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతిని అఖిల భారత యువజన సమాఖ్య హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో అజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ లు మాట్లాడుతూ దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ ముష్కరుల బానిస సంకెళ్ల నుండి మాతృదేశ విముక్తి కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అతి చిన్న వయసులోనే దేశభక్తిని పెంపొందించుకొని విప్లవ వీర యోధుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని విప్లవం వర్ధిల్లాలి అంటూ నినాదం అందించిన గొప్ప విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ అని వారన్నారు. నేడు దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో విప్లవ యోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి దేశానికి స్వతంత్రం సాధిస్తే నేటి పాలకులు దేశాన్ని అంగడి సరుకుగా చేసి దేశంలో ఉన్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేసి దేశ సంపదను ప్రైవేట్ పరం చేస్తూ నిరుద్యోగుల సంఖ్యను పెంచుకుంటూ పోతున్నారన్నారు. దేశ భవిష్యత్తును మార్చే యువతను పబ్బులు,క్లబ్బులు పాశ్చాత్య సంస్కృతికి అలవాటు చేసి మద్యం మాదకద్రవ్యాలకు బానిసలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకే దేశంలో జరుగుతున్న విధ్వంసకర పాలనకు వ్యతిరేకంగా చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తిని దేశభక్తిని నేటి యువత పునికి పుచ్చుకొని ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఏఐవైఎఫ్ ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు కళ్యాణ్, నేతలు అనిల్ కుమార్, వంశీ, బాలు,విజయ్, అరుణ్,లక్ష్మణ్, శరత్, ఏఐటీయూసీ నేత చెట్టుకింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

ప్రజా గొంతుక ఎలిగేడు



ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ పట్టభద్రులు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలిగేడు మండలం కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పట్టభద్రుల మొదటి ప్రాధాన్యత ఓటు హక్కును వినియోగించుకున్నారు పట్టభద్రుల పోలింగ్ శాతం 75 శాతం నమోదు కాగా టీచర్ శాతం100 శాతం నమోదయ్యాయి.

## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ భూముల కబ్జాకు ముగింపు దొరుకుతుందా?

**కొంపల్లి. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 27:**

మేడ్చల్ జిల్లా. తూముకుంట మున్సిపాలిటీ లోని దేవరయంజాల్ గ్రామంలో శ్రీ సీతా రామచంద్ర ఆలయానికి సంబంధించిన 1531 ఎకరాల భూమి నిజాం హయాంలో భక్తులచే దానం చేయబడింది. 1924-25 రెవెన్యూ రికార్డుల్లో ఈ భూములు ఆలయానికి సంబంధించిన నమోదు చేశారు. సర్వే నెంబర్ల వివరాలు. ఈ భూములు ప్రధానంగా సర్వే నెంబర్లు 673, 36,37,38,39,45,50,51, 52 మరియు 55 కింద ఉన్నాయి. అయితే ఈ భూములపై అక్రమ కబ్జాలు జరిగి వాణిజ్య సముదాయాలు పరిశ్రమలు, రిసార్ట్లు,ఫంక్షన్ హాల్ లో ఏర్పడినట్లు తేలింది. త్రిసభ్య నివేదిక కమిటీ.2021లో టిఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారి రఘునందన్ రావు నేతృత్వంలో కమిటీ 2022 నవంబర్ నివేదిక అందింది. ఈ నివేదిక ప్రకారం 1350 ఎకరాలు దేవాదాయ శాఖకు చెందినవిగా స్పష్టం చేశారు. కానీ భూమి హక్కులు శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం పేరు నుండి వ్యక్తిగత వ్యక్తుల పేర్లకు మార్చబడినట్లు వెల్లడైంది.కబ్జాల వివరాలు. దేవాలయ భూములపై నిర్మించిన రిసార్ట్లు, పరిశ్రమలు, నివాస గృహాలు, గోదాములు ఫంక్షన్ హాల్లో వల్ల ప్రతినెల రూపాయలు 5 కోట్లకు పైగా ఆదాయాన్ని లీజో లేదా అదే రూపంలో కొందరు పొందుతున్నారు. 130 ఎకరాలు హకీంపేట ఎయిర్ బేస్ ఆధీనంలో ఉన్నాయి. మరికొన్ని భూములు వ్యవసాయ ప్రాంతాలుగా ఖాళీగా ఉన్నప్పటికీ, ఆలయ భూములపై తగిన రక్షణ చర్యలు తీసుకోలేకపోతున్నారు. ప్రజల డిమాండ్లు. స్థానికులు మరియు భక్తులు ప్రభుత్వం తక్షణమే ఈ భూములను కబ్జా నుండే విముక్తి చేసి ఆలయానికి తిరిగి అప్పగించాలని కోరుతున్నారు. ఆలయ భూముల రక్షణకు ప్రత్యేక చట్టం లేదా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం పై ఒత్తిడి పెరుగుతుంది. ప్రభుత్వ స్పందన: ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూముల రక్షణ పై ఎలాంటి చర్యలు తీసుకుంటుందా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత హామీలను అమలు చేస్తారా అనే విషయంలో ఉత్కంఠ నెలకొంది. తీర్మానం: భక్తులు, భూమి పట్ల సంబంధిత చారిత్రక హక్కులు నిలబెట్టే చర్యల కోసం రెవెన్యూ దేవాదాయ శాఖలో మరియు ప్రభుత్వం చురకైన పాత్ర పోషించారని ఆశిస్తున్నారు. ఇది కేవలం భూముల రక్షణ మాత్రమే కాకుండా చరిత్రాత్మక మరియు ధార్మిక విలువల పరిరక్షణకు అవసరం.



## ఏకలవ్య కో పరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఎరుకల హక్కుల పోరాట సమితి కె ఇవ్వాలి

## ఎరుకల హక్కుల పోరాట సమితి



ప్రజా గొంతుక పెబ్బేరు : పెబ్బేరు మండలం వైశాఖపూర్ ఎరుకల హక్కుల పోరాట సమితి నేతృత్వంలో ఎరుకల ప్రజల హక్కుల కోసం ఎరుకల తెగ ప్రజలు చేసిన సుదీర్ఘ కాల పోరాటాల ఫలితమే ఎరుకల తెగ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం 14 మార్చి 2024. గో ఎం ఎస్ నో5 ద్వారా ప్రకటించిన ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయాన్ని ఆహ్వానిస్తున్నాం అదేవిధంగా కార్పొరేషన్ చైర్మన్ పదవిని కూడా ఎరకల హక్కుల పోరాట సమితికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకత్వానికి ఏకలవ్య లికో లి ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలంటే ఎరుకల హక్కుల పోరాట సమితి సంఘం లో పనిచేసే నాయకత్వం అనేక తరాలు అలాగే ఉండిపోయాయి.

## రామకృష్ణాపూర్ లో పేకాట ఆడుతున్న 11 మంది అరెస్ట్

38,290 రూపాయలు నగదు స్వాధీనం ఎస్సై జి రాజశేఖర్
ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్




పట్టణంలో బుధవారం పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తిమ్మాపూర్ గ్రామంలో ముత్యాల ప్రదీప్ ఇంట్లో కొంతమంది రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడి నిర్వహించి 11 మంది పదకొండు మంది పేకాట రాయుళ్ళ అరెస్ట్, రూ. 38, 290/- రూపాయల నగదు, 4 మోటార్ సైకిల్ లు, ఒక కారు పదకొండు సెల్ పోన్లు స్వాధీనం చేసుకున్నారు పట్టీబడిన నిందితుల వివరాలు మిరియాల శ్రీనివాస్, తండ్రి. పీతాంబర రావు, వ. 48 సం. నివాసం. రామ్ నగర్, మంచిర్యాలలిముత్యం ప్రదీప్ తండ్రి. సత్యం, వ. 34 సం. నివాసం. తిమ్మాపూర్ గ్రామం,ఆక్కెవర్ దయాకర్, తండ్రి. రామచందర్, వ. 42 సం, నివాసం. గోలేటి టౌన్ షిప్ మోతే శ్రీనివాస్ తండ్రి. కొమురయ్య, వ. 54 సం. నివాసం. మెదరివాడ, మంచిర్యాలముక్కెర వెంకటేశ, తండ్రి. ఐలయ్య, వ. 54 సం. నివాసం. %ఎఎఎ% నస్పూర్%బాఖ% చాంద్ పాష, తండ్రి. ఫక్రుద్దీన్, వ. 46 సం. నివాసం, రామాలయం ఏరియా, రామకృష్ణాపుర్‌లి. గూడ సత్తయ్య, తండ్రి. రాజయ్య, వ. 41 సం. నివాసం. ఘడపుర్ గ్రామం, మంచిర్యాలలి, నాదండి రామ్ మహేందర్, తండ్రి. ఆగయ్య, వ. 49 సం. ని. %ఎఎఎ% నస్పూర్, పులి శ్రీనివాస్ తండ్రి. మల్లయ్య, వ. 46 సం. ని. రామాలయం ఏరియా, రామకృష్ణాపుర్‌బండి కిషోర్ తండ్రి. వెంకటరమణ, వ. 38 సం. నివాసం. చింతపండు వాడ, మంచిర్యాల,సారం సత్యం, తండ్రి. రాజ్యం, వ. 54 సం. నివాసం. రెడ్డి కాలనీ, మంచిర్యాల.

## ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 27:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న నర్సాపూర్ స్థానిక ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టభద్రులు, మరియు ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోవడానికి భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## బోయిన వేణు గారిని ఘనంగా సన్మానించిన మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు..


ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



మంచిర్యాల జిల్లా మంచిర్యాల నియోజకవర్గంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓ బి సి వైస్ చైర్మన్ బోయిన వేణు గారిని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన టిపిసిసి సోషల్ మీడియా మంచిర్యాల జిల్లా కో ఆర్డినేటర్ తిరుపతి ..ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా సెక్రటరీ తోకల సురేష్ యాదవ్ పాల్గొన్నారు...

## వైభవంగా వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు

గండీడ్ ఫిబ్రవరి 27 ప్రజా గొంతుక న్యూస్



గండీడ్ మండల పరిధిలోని మన్సూర్ పల్లి తండాలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.మాజీ ఎంపిటిసి సునీత చిన్య నాయక్ దంపతులతో పాటు, గ్రామస్తులు సామూహిక హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు.రవి,దేవేందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సునీత,చిన్య నాయక్,రాజు,గాంగ్య నాయక్, నరేందర్,రవి,దేవేందర్,గోగ్య నాయక్,గోన్య నాయక్, పూజారి వెంకటరమణ పాల్గొన్నారు

## కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న దానగళ్ళ అనిత యాదిగిరి

మేడ్చల్ ,మేడిపల్లి మండలం 27 ఫిబ్రవరి 2025 (ప్రజా గొంతుక ప్రతినిధి )



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ధన గళ్ళ అనిత యాదగిరి కీసరగుట్ట లోని రామలింగేశ్వర స్వామి దర్శించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధన గళ్ళ యాదగిరి కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నారాయణ శర్మను, డైరెక్టర్ రాపోలు శంకర్ ను ,వెంకటేష్ ను శాలువాతో సన్మానించడం జరిగినది ,ఇంకా ఈ కార్యక్రమంలో రాపోలు రామస్వామి కూడా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా దాన గళ్ళ యాదగిరి మాట్లాడుతూ బోడుప్పల్ ప్రజలందరినీ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ పరమేశ్వరుని వేడుకున్న అన్నారు

# సూరారంలో స్వచ్ఛంద సేవాసంస్థల దినోత్సవం



**ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీలోని స్థానిక బ్రెయిలీ భవన్లో ఓల్డ్ ఎన్జీవో డే ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం చాలా ఘనంగా జరిగింది. వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనేక స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ సంస్థ అధ్యక్షులు అంజయ్య నిర్వహించగా ఉపాధ్యాయులు హనుమంతరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణాన్ని కాపాడాలి అంటూ ప్లాస్టిక్ ని నిర్మూలిస్తూ పర్యావరణాన్ని కాపాడాలి అని కోలా రవీందర్ భారత వికాస పరిషత్ నుంచి సందేశం అందించారు. విప్లవ జ్యోతి అల్లూరి ఫౌండేషన్ నుంచి తాతాజీ పాల్గొని వారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల్ని వివరించారు. ఆర్గనైజేషన్ నుంచి జాతీయ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం అందిస్తున్నటువంటి అనేక సంక్షేమ పథకాలని ప్రజలకి చేర్చే బాధ్యతను తీసుకున్నట్లుగా సుమతి తెలియజేశారు. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నుండి మీడియేటర్ గా వ్యవహరిస్తున్నటువంటి ఎల్ మాణిక్య రెడ్డి పాల్గొని సందేశం ఇచ్చారు.ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అలానే తెలంగాణ స్టేట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ అసోసియేషన్ కి స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఆయన బాధ్యతలు నిర్వహిస్తూ అలాంటి వ్యక్తులు ఎవరైనా సహాయ సహకారాలు కావాలంటే అందిస్తామన్నారు.నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ గౌడ్ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి అని అన్నారు. స్థానికంగా ఉన్నటువంటి మనం ఫౌండేషన్ నుంచి శ్యామ్ మాట్లాడుతూ ప్రజల్లో అనేక విషయాల పట్ల అవగాహన కలిగించాలని ముఖ్యంగా ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని ఈ విషయంలో పాఠశాలల దగ్గర కాలేజీల దగ్గర మనం గస్తే నిర్వహించాలి అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అసోసియేషన్ తరఫున సరిత సత్యం పాల్గొని ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ ముతోజు వెంకటేశ్వర్లు పాల్గొని స్ఫూర్తివంతమైన ప్రసంగాన్ని చేశారు. స్వచ్ఛంద సంస్థల వల్లనే అనేక సమస్యలు పరిష్కరించబడ్డాయని ప్రజలకి సహాయ సహకారాలు లభించాయి అని ఆయన పేర్కొన్నారు. సమావేశం చివరిగా ఇటీవలే పదవి విరమణ చెందిన వెంకటేశ్వర్ల కు వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ సంస్థ తరఫున సన్మానం చేశారు.ఆ తర్వాత ప్రతి స్వచ్ఛంద సంస్థ నుంచి ఒక ప్రతినిధిని ఎంపిక చేసి వారికి సన్మానం చేసి స్వచ్ఛంద సంస్థల్లో మానవత్వాన్ని చాటుతున్న వివిధ సంస్థ లకు ధన్యవాదాలు పలుకుతూ ఈ సమావేశం విజయవంతంగా ముగిస్తున్నామని ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి వందన సమర్పణ చేశారు.



## గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్

ప్రజాగొంతుక,చౌడాపూర్:గురువారం



రోజున మండల పరిధిలోని విరపూర్ గ్రామం లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏల్పటి అశోక్ కుమార్,మండల నాయకులు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ మాట్లాడుతూగ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.ప్రతి పల్లెకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించడానికి కృషి చేస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు రాములు,గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్యం,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,మాజీ సర్పంచ్ అనంత్ రెడ్డి,దామోదర్ రెడ్డి,బూపత్ రెడ్డి,శరత్ కుమార్,సంపత్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తాటి రామచంద్రం ప్రథమ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్గీయ తాటి రామచంద్రం వర్ధంతిని చౌటుప్పల కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటి రామచంద్రం కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేశారని అన్నారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా పనిచేశారని అన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేశారని అన్నారు. ఆయన బాటలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు నడవాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ స్మారక ట్రస్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంఏ ఖయ్యూమ్ బ్లాక్ కాంగ్రెస్ ఐఎన్టియుసి అధ్యక్షులు సామకూర రాజయ్య నల్ల నరసింహ నాయకులు ఎస్.కె జానీ బాబు చింతల సాయిలు బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి ఊదరి నరసింహ వర్కాల రవి ఎండి చాంద్ పాషా ఐఎన్టియుసి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ బొడిగె బాలకృష్ణ ఊదరి యాదయ్య మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని జాగృతపరిచేవి కలలని ఆలయ ఈఓ చంద్రశేఖర్ రెడ్డి

కవులకు కళాకారులకు మెట్టినిల్లు మెదక్ జిల్లా ఏడుపాయల ఈవో చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాగొంతుక పాపన్నపేట ఫిబ్రవరి 27





ఏడుపాయల నవదుర్గ భవాని అమ్మవారి జాతర మూడు రోజులు నిర్వహణలో భాగంగా మొదటి రోజు బుదవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పాలన యంత్రాంగం ఆధ్వర్యంలో ఏడుపాయల జాతర ప్రాంగణంలో అధికారికంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల కార్యక్రమానికి సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ భక్తికి సంబంధించిన వివిధ కళాకారులు భరతనాట్యం , పాటలు రూపంలో దేశభక్తిని ఆధ్యాత్మ భక్తి భావాన్ని కల్గించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి కళలకు ఉందని అన్నారు.మంచి నైపుణ్యం గల ,కళాకారులు జిల్లాలో అనేక మంది ఉన్నారని, వారు చేసే సాంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి కనువిందు చేస్తాయని చెప్పారు తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు ప్రభుత్వం విశేష ఆదరణ కలిగిస్తుందని అన్నారు.వారిలో ఉన్న ప్రతిభాపాటవాలు సమాజానికి అవగతమవుతాయన్నారు. దేశభక్తి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం మహాశివరాత్రి, వనదుర్గ అమ్మవారి ఆధ్యాత్మిక భావన ఉట్టిపడే పాటలు కళ్లకు కట్టినట్టుగా పాటలు నృత్యాల రూపంలో ద్వారా వినిపించారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కాకర్లపూడి రామచంద్ర రాజు, అధికారులు సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం

**ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది )**







– చిన్నశంకరంపేట జడ్పీహైస్కూల్ లో ఓటును వేసిన ఎమ్మెల్యే – గ్లోబల్ ప్రచారాలు, డబ్బులకు మేధావులు లొంగలేరు– ప్రజాకురుక్షేత్రంలో ధర్మమే అభివృద్ధికి పట్టం కట్టనుంది– మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన సంవత్సర కాలంలోనే అభివృద్ధిని చూసిన మేధావులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టబోనున్నారని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ స్పష్టం చేశారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తన ఓటు హక్కును చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్ లో ఓటు ను వేసి వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి గ్లోబల్ ప్రచారంతో పాటు డబ్బులు పంచినప్పటికి మేధావులు ఎవరు కూడా లొంగలేరని ఆయన అన్నారు. అభివృద్ధిని చూసి ప్రజాకురుక్షేత్రంలో ధర్మమే అభివృద్ధికి పట్టం కట్టనుందని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం మెదక్ పట్టణంలోని జూనియర్ కళాశాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించి అక్కడ ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం హావేళిఘణపురం మండలం, పాపన్నపేట మండలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించి అక్కడ ఉన్న నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెదక్, పాపన్నపేట, చిన్నశంకరంపేట, హావేళిఘణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి, సాన సత్యనారాయణ, ఆవుల రాజిరెడ్డి, పరుశురాం, లక్కరు శ్రీనివాస్, నాగిరెడ్డి, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, సూపి లతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, బొజ్జ పవన్, జీవన్ రావు, శ్రీనివాస్ చౌదరి, శంకర్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, తాజా మాజీ కౌన్సిలర్ లు చంద్రకళ, దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, గోదల జ్యోతి క్రిష్ణ, స్వరూప ముదిరాజ్ మెదక్ జిల్లా కాంగ్రెస్ మహిళా జనరల్ సెక్రెటరీ , ప్రవీణ్ గౌడ్, శ్రీధర్, లక్ష్మినారాయణ గౌడ్, చంద్రబోస్, పోచేందర్, మున్నా, నాగరాజు, దయాసాగర్, డిజె రితీష్, సాదిక్, మైసన్, ఆదిల్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ తో సమావేశమైన సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ సభ్యులు గంటపాటు జరిగిన సుదీర్ఘ చర్చలు


చర్చల్లో పాల్గొని రాహుల్ గాంధీకి వినతి పత్రం అందజేసిన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర సగరుల న్యాయమైన కోరికలను నెరవేర్చేందుకు హామీ శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 27 (ప్రజాగొంతుక):

రాబోయే అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సముచిత అవకాశాలు కల్పిస్తుందని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు.దేశ రాజధాని న్యూఢిల్లీ లో లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీతో సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ సభ్యులు సమావేశమై దాదాపు గంట పది నిమిషాల పాటు చర్చించారు. దేశవ్యాప్తంగా ఉన్న భగీరథుని వారసులు వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో పిలువబడే సగర (ఉప్పర) ల ఆర్థిక, విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో స్థితిగతులపై సుదీర్ఘంగా చర్చించారు. ఆల్ ఇండియా సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి ఓంప్రకాష్ మహతో ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన 11 మంది ప్రతినిధులు రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. ఆయా రాష్ట్రాలలో సాల్ట్ మేకర్స్ పరిధిలోకి వచ్చే సగర ఉప్పరుల స్థితిగతులపై చర్చించారు.











# ఎమ్మెల్సీ గా గెలిచిన అభ్యర్థి ఇచ్చిన హామీలు నెరవేర్చాలి...మంగ శ్రీనివాసరెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ఉమ్మడి కరీనంగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి గురువారం పోలింగ్ కేంద్రంలో పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఓటింగ్ లో పాల్గొన్నారు, జీలకుంట గ్రామానికి చెందిన సామజిక కార్యకర్త మంగ శ్రీనివాసరెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు, ఈ సందర్భంగా మంగ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,, ఎమ్మెల్సీ గా గెలిచిన అభ్యర్థి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, కోరారు, తెలంగాణ ఏర్పాటులో కీలకంగా నిలిచిన ఉద్యోగ నియామకాలపై పోరాడాలని .. పట్టభద్రుల సమస్యలపై శాసన మండలిలో తమ ప్రతినిధిగా గళం ఎత్తాలని ఉన్నత విద్యని అభ్యసించిన ఉపాధి లేక ఎందరో వలసలు వెళుతున్నారని వాటిని నివారించాలని ఈ ప్రాంతంలో యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేలా పరిశ్రమల ఏర్పాటుకి కృషి చేయాలనీ కోరారు,ఎమ్మెల్సీ స్థానం పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలోనూ విద్య , ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని పట్టభద్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని తమని ఎన్నుకున్న పట్టభద్రులకు సంపూర్ణ న్యాయం చేయాలనీ ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని కోరారు.



# భారీ కంటైనర్ లో అక్రమంగా ఇసుక తరలింపు

ఐదుగురు పై కేసు నమోదు చేసిన పోత్కపల్లి ఎస్సై రమేష్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

ఎలాంటి అనుమతులు లేకుండా భారీ కంటైనర్ లో అక్రమంగా ఇసుక తరలింపుకు పాల్పడిన నేరస్తులను పొత్కపల్లి ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఓదెల మండలం గుంపుల గ్రామంలో భారత్ పెట్రోలియం బంక్ పక్కనగల రైస్ మిల్లు స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను నిల్వ చేసి హైదరాబాద్ కు తరలించడానికి లోడ్ చేస్తుండగా ఒక కంటైనర్ లారీ మరియు లోడర్ని పొత్కపల్లి పోలీసులు పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. అక్రమానికి పాల్పడిన పెద్దిరెడ్డి జనార్దన్ రెడ్డి, మణిదీప్ , పొన్నగంటి సురేష్, కోరి భాస్కర్ రాజన్ కుమార్ లపై కేసు నమోదు చేసి, నిల్వ చేసిన దాదాపు 20 ట్రాక్టర్ల ఇసుక గూర్చి ఓదెల తాసిల్దార్ కు పోలీసులు సమాచారం ఇచ్చారు.ఇసుక ఆనవాళ్లు కనబడకుండా, పైన వరి పొట్టు(ఊక)తో కప్పి రహస్యంగా హైదరాబాదుకు తరలించే ప్రయత్నం చేస్తుండగా పోలీసులు అత్యంత చాకచక్యంగా పట్టుకొని కేసు నమోదు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ,, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను నిలువ చేసినా, తరలించినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.





# సూర్యాపేట ప్లంబర్స్ పట్టణ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్షులుగా రాచకొండ నాగరాజు
ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 27) సూర్యాపేట:

సూర్యాపేట పట్టణ ప్లంబర్స్ నూతన కమిటీ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్షులుగా రాచకొండ నాగరాజు, ఉపాధ్యక్షులుగా గొట్టిపర్తి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ఎండి బషీర్, కోశాధికారిగా లింగంపల్లి సైదులు, సహాయ కార్యదర్శిగా మెంతబోయిన మల్లయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పట్టణ నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ప్లంబర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అందరి సహకారంతో యూనియన్ ను బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. వచ్చే నెల మార్చి ఒకటో తారీఖున జె ఫంక్షన్ హాల్ లో జరిగే ప్లంబర్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్లంబర్స్ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# మహిళల రక్షణనే షీ టీమ్స్ ప్రధాన కర్తవ్యం.

గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

మహిళలపై పై జరిగే వేదింపులకు అడ్డుకట్ట వేయడంలో-మల్టీ జోన్ -%××%జిల్లాలోఉత్తమపనితీరునుకనబరచిన,జోగుళాంబగద్వాలపోలీస్ షీ టీం అని జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లాలోమహిళలు,యువతులుమరియుబాలికలపైజరిగేలైంగికవేదింపులకుఅడ్డుకట్టవేసేందుకు పని చేస్తున్నజోగుళాంబ గద్వాల పోలీస్ షీ టీమ్ జనవరినెలకుగానుఉత్తమపనితీరునుకనబరచి మల్టీ జోన్ -%××% జిల్లాలలో మొదటిస్థానంలోనిలిచిందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావుతెలిపారు.పోలీస్ శాఖ మహిళల భద్రతకుమొదటిప్రాధాన్యతను ఇస్తూ వారికి వ్యతిరేకంగాజరిగేనేరాలపై తక్షణమే చర్యలు తీసుకోవడంతో పాటు మహిళలకువారిహక్కులు, చట్టాలపైఅవగహన కార్యక్రమాలునిర్వహించడం జరుగుతుందని, అలాగే ఈవ్ టీజింగ్ కు అడ్డుకట్ట వేసేందుకు షి టీమ్ బృందాల ద్వారా నిఘా వేసినిందితులను పట్టుకొని తగు చర్యలు తీసుకోవడంజరుగుతుందని జిల్లాఎస్పీఅన్నారు. ఇందులో భాగంగా జిల్లా లో షి టీమ్ బృందంగత జనవరినెలలో(14)ఫిర్యాదులుస్వీకరించి,ఈవ్ టీజింగ్ కు పాల్పడిన (13)మందినిరెడ్,హ్యాండెడ్ గాపట్టుకొని(1)కేసు (13)కేసులునమోదుచేపించి జిల్లాలోగుర్తించిన హాట్ స్పాట్స్ ను తరచు సందర్శించడం ద్వారా మల్టీ జోన్ -%××% లోని 13 జిల్లాలలో జోగుళాంబ గద్వాల పోలీస్ షి టీమ్ ఉత్తమపనితీరునుప్రదర్శించి మొదటి స్థానం లోనిలవడంఅభినందనీయంఅనిజిల్లాఎస్పిఅన్నారు.జిల్లాలోమహిళలుఎలాంటి వేదింపులకు గురైనవెంటనేనిర్భయంగా పోలీస్ షీ టీమ్ ను ఆశ్రయిస్తేసత్వరన్యాయం చేకూరుస్తామని, మహిళలు సామాజిక మాధ్యమాలైనఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలోజాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగతభద్రతకుసంబంధించిఅన్నిరకాలజాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లాలోఎవరైనావేధింపులకు గురైన షి టీమ్ నునేరుగాసంప్రదించలేని వారు 8712670312 ఫోన్ నంబరుకు లేదా డయల్100కుఫోన్,చేసి సమాచారంఅందించాలనివారివివరాలనుగోప్యంగాఉంచడంజరుగుతుందనిజిల్లాఎస్పీతెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్,కార్యాలయసిబ్బందితదితరులుపాల్గొన్నారు.



# ప్రతిభ చాటిన శ్రీ చంద్రకళ నిలయంవిద్యార్థులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంమహాశివరాత్రి సందర్భంగా బచ్చన్నపేట మండలం, కోడవటూరు సిద్దేశ్వర స్వామి సన్నిధిలో చిన్నారులు పేరిణి నృత్యాన్ని ప్రదర్శించారు. భక్తులు కన్నుల పండుగగా విచ్చేసి చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కుడికాల అక్షిత, ఎక్కలేవి కాత్యాయని, ఎక్కలాదేవి వర్షస్విని,గిద్దెల జ్యోష్ణ,మేడి అక్షయ.వీరిని శాలువాలతో సత్కరించి అభినందించడం జరిగింది.





# ప్రతి ఓటర్ తన ఓటు హక్కును వినియోగించుకోవాలి...

ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:
పెద్దపల్లి నియోజకవర్గంలో గురువారం రోజున పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి, సుల్తానాబాద్,ఎలిగేడు, జూలపల్లి పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో పట్టభద్రులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సిద్దేశ్వరుడి బ్రహ్మోత్సవాలు..

## తెల్లవారుజామున అగ్నిగుండ మహోత్సవం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంమహాశివరాత్రిని పురస్కరించుకుని సిద్దేశ్వరుడి బ్రహ్మోత్సవాలు గురువారం తెల్లవారుజామున ముగిశాయి. నాలుగు రోజులుగా మహాశివరాత్రి వేడుకలు కోడవటూర్ సిద్దుల గుట్ట వద్ద కార్య నిర్వహణ అధికారి వంశీ, ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ప్రధాన అర్చకులు ఓం నమశివాయ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సీఐ అబ్బయ్య, ఎస్సై హమీద్ లు స్వామివారి పల్లకిని ఊరేగింపు లో పల్లకిని మోశారు. స్వామివారికి తలంబ్రాలు,పట్టు వస్త్రాలను ఎమ్మార్వో ప్రకాష్ రావు, కార్యనిర్వహధికారి వంశీలు సిద్దేశ్వరునికి సమర్పించారు. ప్రొద్దున నుండి స్వామివారి దర్శనం సుమారుగా 50,000 మంది దర్శించుకున్నారు. స్వామివారి కల్యాణం భక్తుల శివనామస్మరణతో అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం తెల్లవారుజామున కణ కణ మండే అగ్ని కణాల్లోంచి భక్తులు జై శంకర.. జై సిద్దేశ్వర.. అంటూ నడుచుకుంటూ వెళ్లారు. అగ్నిగుండాల నుంచి నడుచుకుంటూ వెళ్లేందుకు భక్తులు పోటీపడ్డారు. ఒకరిని చూసి మరొకరు ఇలా వందలాదిమంది అగ్నిగుండాల్లోంచి నడుచుకుంటూ వెళ్లేందుకు ఉత్సాహం చూపారు. భక్తి భావంతో ఉప్పొంగి పోయారు. గెలుపు ఆశీర్వాదం తో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, సూత్రపు రామకృష్ణ, పెనువెల్లి వెంకటేష్, వల్లాల సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, శివరాములు, రాజయ్య, రాములు ,రమేష్, అర్చక బృందము, పలు శాఖల అధికార బృందం, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్..

## ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:పెద్దపల్లి జిల్లాలో పట్ట భద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా అన్నారు.గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉన్న పట్టభద్రులు, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా మాట్లాడుతూ, జిల్లాలోని 50 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయని, సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరిగిందని, గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పురుషులు 13098 మంది, మహిళలు 8160 మొత్తం 21259 మంది ఓటర్లు అనగా 68.50% శాతం, టీచర్స్ ఎన్నికలలో పురుషులు 611 మంది, మహిళలు 438 మొత్తం 1049 మంది ఓటర్లు అనగా 94.42 శాతం పోలింగ్ జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్ లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించామని అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రామగుండం లోని సేక్రేడ్ హర్ట్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ పర్యటనలో రామగుండం తాహసిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# సంతోషంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 1986 87 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ది లాంప్ రిసోర్టులో సంతోషంగా జరుపుకున్నారు 38 సంవత్సరాల తర్వాత 76 మంది విద్యార్థినీ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో ఆనందంగా గడిపారు

